తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల   కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

శనివారం

22.02.2025 | పేజీలు : 08

Follow :






# సర్వేలన్నీ బిజెపి వైపే..

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిదే విజయం: కేంద్ర బండి సంజయ్

**పెద్దపల్లి,ఫిబ్రవరి 21(జనంసాక్షి) :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో సర్వేలన్నీ బీజేపీ బలపర్చిన అభ్యర్థుల విజయాన్ని స్పష్టం చేశాయని, మూడు ఎమ్మెల్సీ స్థానాలని కైవసం చేసుకోవడం ఖాయమని కేంద్ర హెూంశాఖా సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఫిబ్రవరి 27న జరగబోయే ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తలంతా తమ పౌరుషాన్ని, దమ్ము చూపాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులుగా గెలిపించే బాధ్యతను తీసుకుంటామని సంజయ్ పునరుద్ఘాటించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్ లో బీజేపీ పచ్చీస్ ప్రభారీ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, కాశీపేట లింగయ్య, టీచర్, గ్రాడ్యుయేట్ అభ్యర్థులు మల్క కొమరయ్య, చిన్నమైల్ అంజిరెడ్డి, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ,

మిగతా 2లో..

# మహాశివరాత్రి జాతరకు ఎములాడ సిద్ధం

## ముస్తాబవుతున్న రాజన్న ఆలయం

వేములవాడ(జనంసాక్షి):దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో ఈనెల 25 నుంచి 27 వరకు అత్యంత వైభవంగా జరిగే మహాశివరాత్రి జాతర ఏర్పాట్ల పనులన్నీ పూర్తి చేశామన్నారు. జాతరకు దాదాపు 4 లక్షల వరకు భక్తులు వస్తారనే అంచనాతో సుమారు రూ. 2.39 కోట్ల నిధులతో భారీ ఏర్పాట్లను చేశారు, ఇప్పటికే ఆలయ ప్రధాన ద్వారం, ప్రాంగణంలో, పార్కింగ్ స్థలంలో భక్తులు సేద తీరేందుకు, జాగారాలు చేసేందుకు చలువ పందిళ్లు. పార్కింగ్ ప్రాంతాన్ని చదును చేసి శివార్చన వేదిక వద్ద, చుట్టు పక్కల బారికేడ్లు ఏర్పాటు, ప్రధాన ఆలయం,గోపురాలు,ప్రాకారాలు, ధర్మగుండం తదితర వాటికి విద్యుత్తు దీపాల అలంకరణ,ఆలయ పార్కింగ్ ప్రాంతాల్లో భక్తులకు ఇప్పుడున్న మూత్రశాలలు, మరుగుదొడ్లకు తోడు అదనంగా మరుగుదొడ్ల

మిగతా 2లో..





# యూరియా కోసం బారులు తీరిన అన్నదాతలు

## సరిపడా స్టాక్ ఉందన్న ఫ్యాక్స్ చైర్మన్..

చిగురుమామిడి, ఫిబ్రవరి 21 (జనంసాక్షి):చిగురుమామిడి మండలంలో యూరియా కొరత లేదని, సరిపడా స్టాక్ ఉన్నదని అన్నదాతలు ఆందోళన చెందవద్దని ఫ్యాక్స్ చైర్మన్ రమణారెడ్డి తెలిపారు. మండలానికి 1350 మెట్రిక్ టన్నుల అవసరం ఉండగా, ఇప్పటికే 1300 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేశామని, గతం కంటే ఈ సంవత్సరం 10 శాతం ఎక్కువ యూరియాను తెప్పించడం జరిగిందన్నారు. అయినప్పటికీ రైతులకు ఎలాంటి కొరత ఉండకూడదనే ఉద్దేశంతో అదనంగా శుక్రవారం మరో 120 టన్నుల యూరియాకు ఆర్డర్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. శనివారం లేదా ఆదివారం కల్లా మండలానికి చేరుకుంటుందని, రైతులకు ఒక్క బస్తా కూడా కొరత ఉండదని స్పష్టం చేశారు.రైతులు యూరియా కొరత గురించి అపోహలకు గురికావద్దని, పంటలకు సరిపడా యూరియా స్టాక్ అందుబాటులో ఉందని తెలిపారు. గత రెండు సంవత్సరాల కంటే ఈ ఏడాది యూరియా వినియోగం అధికంగా పెరిగిందని పేర్కొన్నారు. రైతులు ఈ సీజన్లో

మిగతా 2లో..

# గాడి తప్పుతున్న విద్యార్థులు

### పది విద్యార్థులను చితకబాదిన ఇంటర్మీడియట్ విద్యార్థులు

### రుక్మాపూర్ సైనిక్ స్కూల్లో ఘటన

### పట్టించుకోని డైరెక్టర్ ప్రిన్సిపాల్.. గతంలో కూడా సంఘటన

### విద్యార్థులను గోప్యంగా ఆసుపత్రికి తరలించిన సైనిక్ సిబ్బంది

### ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు

**చొప్పదండి, ఫిబ్రవరి 21( జనంసాక్షి):**కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల సైనిక్ పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులు పదో తరగతి చదువుతున్న విద్యార్థులను చితకబాదిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని సైనిక్ స్కూల్ ప్రిన్సిపల్ డైరెక్టర్ గోప్యంగా ఉంచి విద్యార్థులకు వైద్య సేవలు అందించినట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే ఈనెల 20న సాయంత్రం ఇంటర్మీడియట్ విద్యార్థులు 10 మంది కలిసి పదో తరగతి

మిగతా 2లో..





# త్రాగునీటిఎద్దడి తతెత్తొద్దు

## ముందస్తు చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):జిల్లాలోని గ్రామాలు, పట్టణాల్లో వచ్చే వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం తన కార్యాలయ ఛాంబర్ లో మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వచ్చే వేసవి కాలం ను దృష్టిలో ఉంచుకొని గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామాల్లోని నీటి వనరులను మరమ్మత్తులు చేసి వాడుకలోకి తీసుకురావాలని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో ఆయా గ్రామ పంచాయతీ ట్రాక్టర్ లను శుభ్రమైన స్థితిలో సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలు సత్వరమే గుర్తించి గ్రామ పంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు అరికట్టాలని ఆదేశాలు జారీచేయడం జరిగిందని తెలిపారు. ప్రతీ మండలంలో లేకేజీలను ఆరికట్టడానికి తగిన సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలనీ తెలిపారు. వేసవి కాలం దృష్ట్యా నీటి వృధాను అరికట్టాలని ప్రజలకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడినపుడు


మిగతా 2లో..

# పోలింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు



**పెద్దపల్లి,ఫిబ్రవరి 21(జనంసాక్షి) :** పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్,టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లాల కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ వేణు తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ, ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా గట్టి నిఘా పెట్టాలని ఆయన సూచించారు.జిల్లాలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని, ప్రతి పోలింగ్ బృందానికి అవసరమైన మేర పోలింగ్ సామాగ్రి, పోస్టల్ బ్యాలెట్ పత్రాలు, పోస్టల్ బాక్స్ అదేవిధంగా చూడాలని, వీటి తరలింపుకు అవసరమైన వాహనాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు అందించాలని ఆయన తెలిపారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉదయం 7.30 మాక్ పోలింగ్ నిర్వహించాలని, సరిగా 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని , ప్రతి రెండు గంటలకు పోలింగ్ వివరాలను ప్రకటించాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను జాగ్రత్తగా రిసెప్షన్ కేంద్రాలకు తీసుకొని రావాలని, పోలీస్ భద్రతతో బ్యాలెట్

మిగతా 2లో..



## ఘనంగా మడేలేశ్వర స్వామి కళ్యాణోత్సవం

పాల్గొన్న కొండూరి

**ముస్తాబాద్ ఫిబ్రవరి(జనంసాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మడేలేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు కొండూరు రవీందర్ రావు, పాల్గొని పూజలు చేశారు మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన మడలేశ్వర ఆలయంలో శుక్రవారం స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ రజక సంఘం నాయకులు రవీందర్రావును ఘనంగా సన్మానించారు ఈక్రమంలో రజక సంఘం నాయకులు మిరుదోటి శే రయ్య ,దీటి నరసింహులు, సింగపురం సత్తయ్య ,దీటీ బాలయ్య , సుద్దాల దేవయ్య,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ రావు , ఎండిసర్వర్ పాషా, పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నరసింహారెడ్డి, గూడూరు భరత్ దీటీ బాలయ్య కోడి శ్రీనివాస్ ,దీటీ బాలయ్య, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు

## 23న పట్టభద్రుల సింహగర్జన



**కరీంనగర్ బ్యూరో (జనంసాక్షి)** :మెదక్, అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం బీఎస్పీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రసన్న హరికృష్ణకు మద్దతుగా ఆదివారం (23) కరీంనగర్ లో పట్టభద్రుల సింహగర్జన సభను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శ్రీనివాస్, అజయ్ లు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రసన్న హరికృష్ణకు మద్దతు ప్రకటించిన 53 ప్రజా సంఘాలు, కుల సంఘాలు, విద్యార్థి, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరౌతారని వారు తెలిపారు. ఆదివారం సాయంత్రం 4 గంటలకు కరీంనగర్ లోని గీతాభవన్ దగ్గర ఉన్న సర్కస్ గ్రౌండ్ లో ఈ సభ జరుగుతుందని, నాలుగు ఉమ్మడి జిల్లాల నుంచి వేలాదిగా పట్టభద్రులు తరలివచ్చి ప్రసన్న హరికృష్ణకు సంఘీభావం తెలుపాలని వారు కోరారు.

### రైతు భరోసా పూర్తిస్థాయిలో పూర్తి చేయండి



నాగిరెడ్డిపేట్(జనంసాక్షి):తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా పూర్తిస్థాయిలో అందరికి ఇవ్వాలని నాగిరెడ్డిపేట్ మండల మాజీ జెడ్పిటిసి ఉమన్నగారి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటివరకు రెండు ఎకరాల వరకే రైతు భరోసా ఇచ్చారని మిగతా రైతులకు రైతు భరోసా నిధులు జమ చేయాలని తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం మొదటి విడతలోనే ప్రతి రైతుకు నిధులు జమ చేశారన్నారు.ఉచిత బస్సు ప్రయాణం చెప్పుకుంటూ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు కానీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ పూర్తి చేయలేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సతమతమవుతున్నారన్నారు.రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకొని ముఖ్యమంత్రికి గుణపాఠం చేస్తామన్నారు.

### ప్రమాదవశాత్తు నిప్పంటుకుని మహిళా మృతి



**ముస్తాబాద్ ఫిబ్రవరి (జనంసాక్షి):** ముస్తాబాద్ మండలం ఆవునూర్ గ్రామానికి చెందిన చిన్ని బాల్‌రెడ్డి భార్య అంజవ్వ రెడ్డి(52) ప్రమాదవశాత్తు నిప్పంటుకుని మృతి చెందింది. వివరాల్లోకి వెళితే కొద్ది రోజులలో తవ కూతురు వివాహం ఉన్నందున ఇంటి పరిసరాలలో ఉన్న చెత్తనంత ఒక్క దగ్గర చేర్చి నిప్పంటిస్తుండగా ప్రమాదవశాత్తు ఆ మంటలు అంటుకొని అంజవ్వ తీవ్రగాయాలై మృతి చెందింది.భర్త రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించామని ఎస్సై సిహెచ్ గణేష్ తెలిపారు.కాగా మృతురాలికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

## మహనీయులను తీర్చిదిద్దిన పాఠశాలకు వజ్రోత్సవం

75 సంవత్సరాల వేడుకలకు
సిద్ధమవుతున్న హన్మాజీపేట పాఠశాల




**వేములవాడ** గ్రామీణం (జనంసాక్షి): ఎందరో మహనీయులు పుట్టిన గడ్డ, కవులు, కళాకారులకు నిలయం హన్మా జీపేట,తెలంగాణ రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిన ఊరు వేములవాడ రూరల్ మండలంలోని హన్మాజీపేట,75 సంవత్సరాల వజ్రోత్సవ సంబురానికి ముస్తాబ యింది.1949లో స్థాపితమైన ఈ పాఠశాల అనేక మంది ప్రముఖులను తయారుచేసింది. జ్ఞానపీఠ అవార్డు గ్రహీత సినారే, ఒగ్గు కథా పండితుడు మిద్దె రాములు లాంటి మహనీయులు ఈ గ్రామానికి చెందిన వారే వీరితోపాటు ఎందరో కవులు, కళాకారులు కు నిలయమైన ఊరుఈ ప్రత్యేకమైన వేడుకలకు మూడు మండలాల పరిధిలోని దాదాపు పది గ్రామాల నుంచి పూర్వ విద్యార్థులు తరలివస్తున్నారు. హన్మాజిపేట్‌తో పాటు లింగంపల్లి, బోల్లారం, మామిడిపల్లి, మూడపల్లి, మల్లారం, ఎన్‌గల్, బావుసాయిపేట, బండపల్లి, సుద్దాల, మంగళ్ళపల్లి గ్రామాలకు చెందిన పూర్వ విద్యార్థులు వజ్రోత్సవానికి హాజరుకానున్నారు.పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేసిన సినారే, ఈ పాఠశాలలో విద్యనభ్యసించడమే కాకుండా, రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన తర్వాత తన రాజ్యసభ సభ్య నిధుల ద్వారా పాఠశాల నిర్మాణానికి సహకరించారు. ఇప్పటి వరకు ఈ పాఠశాల నుంచి దాదాపు 10 వేల మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి, వివిధ రంగాల్లో రాణించారు.75 ఏళ్ల జ్ఞాపకాలను పునరుజ్జీవింపజేసేందుకు పూర్వ విద్యార్థులు ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. ప్రతి బ్యాచ్‌లోని విద్యార్థులు ఇప్పుడు పాఠశాల ఆవరణలోకి వచ్చి మళ్లీ ఒక్కటీ కానున్నారు.ఈ వేడుకల్లో పలువురు ప్రముఖులు, పూర్వ విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు పాల్గొననున్నారు. సుదీర్ఘ చరిత్ర కలిగిన పాఠశాల వజ్రోత్సవ వేడుకలు విద్యార్థుల్లో, గ్రామ ప్రజల్లో ఉత్సాహాన్ని నింపుతున్నాయి.

## సర్వేలన్నీ బిజెపి వైపే..

తెలంగాణలో బీజేపీని ఒక్కసారైనా అధికారంలోకి తీసుకురావాలనేది లక్షలాది మంది కార్యకర్తల ఆశయమని అన్నారు. ఎంతోమంది కార్యకర్తలు ఆ కల నెరవేరకుండానే చనిపోయారని నిరాశను వ్యక్తం చేశారు.నక్సలైట్ల తూటాలకు ఎదురొడ్డి పోరాడిన చరిత్ర బీజేపీ నాయకులకే ఉందని, పెద్దపల్లి జిల్లాలోనూ గుజ్జుల రామక్రిష్ణారెడ్డి, దుగ్యాల ప్రదీప్ రావు, కాశీపేట లింగయ్య, కోమల అంజనేయులు వంటి నేతలను చంపాలని నక్సలైట్లు పెద్దపెద్ద పోస్టర్లు సైతం అంటించారని గుర్తు చేశారు. .ఈ కార్యక్రమానికి జిల్లలోని కాషాయశ్రేణులు భారీగా తరలివచ్చారు. దీంతో నందనాగార్డెను కిక్కిరిసిపొఇంది. సమావేశానంతరం గుజ్జుల రామక్రిష్ణారెడ్డి ఆహ్వానం మేరకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పెద్దపల్లిలోని ఆయన నివాసానికి వెళ్లారు. కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, బీజేపీ టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులతోపాటు స్థానిక నాయకులతో కలిసి బండి సంజయ్ భోజనం చేశారు.ఈ సమావేశంలో దళితమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, బెజ్జంకి దిలీప్ కుమార్, శివంగారి సతీష్, సిలివేరి ఓదెలు, పర్స సమ్మయ్య, రామగిరి అఖిల్, జంగ చక్రధర్ రెడ్డి, అక్కపల్లి క్రాంతి కుమార్, గనబోఇన రాజేందర్, తూడి రవీందర్, సందీప్, గాదె రంజిత్ రెడ్డి, నారాయనస్వామి, కడారి అశోక్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## గాడి తప్పుతున్న విద్యార్థులు

చదువుతున్న 8 మంది విద్యార్థులపై భౌతికంగా దాడి చేశారు. ఈ దాడిలో కొందరికి గాయాలు కాగా, రాత్రి కరీంనగర్ ఆసుపత్రికి తరలించినట్లు విశ్వా సనీయ సమాచారం.విషయం తెలిసిన తల్లిదండ్రులు శుక్రవారం మధ్యాహ్నం సైనిక్ పాఠశాల కు చేరుకొని ఆందోళన నిర్వహించారు .పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని ఆందోళన నిర్వహించారు. సంఘటన స్థలానికి ఎస్సై అనూష చేరుకొని విద్యా ర్థుల తల్లిదండ్రులతో విద్యార్థులతో మాట్లాడారు. గతంలో కూడా పదో తరగతి చదువుతున్న విద్యా ర్థులు 8వ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులను దాడి చేసిన సంఘటన కూడా చోటుచేసుకుంది మళ్లీ ఇలాంటి సంఘటనలు పునారవృతం అవుతున్నాయి .ఇదిలా ఉండగా విద్యార్థులు కొందరు మత్తుం దార్థాలకు బానిస అవుతున్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి. సైనిక్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యా ర్థులతో కలిసి మద్యం సేవిస్తున్నారని సంఘటనలు కూడా జరుగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తు న్నాయి. ప్రిన్సిపల్ డైరెక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నారని విద్యార్థులను పట్టించుకోవడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.ఈ సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి ప్రిన్సిపాల్ ను డైరెక్టర్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## ఎన్నికల నిర్వహణకు ముమ్మర ఏర్పాట్లు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):ఎమ్మెల్సీ ఎన్నికలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ లు మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజక వర్గాల ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేపట్టామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై జిల్లాల కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టర్, ఎస్పీ సింధు శర్మ, అదనపు కలెక్టర్లు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి, పోలింగ్ సిబ్బంది, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాల ముద్రణ, పోస్టల్ బ్యాలెట్ జారీ, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతులు, వెబ్ కాస్టింగ్, డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల వద్ద ఏర్పాటు, పోలీస్ బందోబస్తు, తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదీర్ఘంగా చర్చించి జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు.ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు అందుబాటులో ఉన్నాయని, పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. .వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బందోబస్తుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## త్రాగునీటిఎద్దడి తతెత్తొద్దు

గ్రామ పంచాయతీ ఇతర వనరులను వినియోగించుకోవాలని తెలిపారు.మిషన్ భగీరథ నిజామాబాద్ సర్కిల్ ఎస్ఈ కే.రాజేంద్ర కుమార్, బాన్సువాడ ఆర్మూర్ మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ లు స్వప్న, నరేష్, మిషన్ భగీరథ కామారెడ్డి ఇంట్రా ఈఈ డి.రమేష్ లు పాల్గొన్నారు.

### మహాశివరాత్రి జాతరకు ఎములాడ సిద్ధం

క్యాబిన్లను భక్తులు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశారు. పార్కింగ్ ప్రాంతం, ఆలయ పరిసర ప్రాంతాల్లోని కూడళ్ల వద్ద సైన్ బోర్డులను ఏర్పాటు జాతర కు వచ్చే భక్తుల వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ ఏర్పాట్లు తదితర ఏర్పాట్లు చేశామన్నారు జాతరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలు,ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలి రానున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లన్నీ పూర్తి చేసమన్నారు.భక్తులకు సుమారు మూడు లక్షల లడ్డూ ప్రసాదాలను సిద్ధం చేస్తు న్నాం. అదనంగా అభిషేకము లడ్డూలు 5వేలు , 50వేల పులిహోర ప్యాకెట్లు సిద్ధం చేస్తున్నాం.భక్తుల కోసం అద నంగా లడ్డు ప్రసాదం కౌంటర్స్ ఏర్పాటు తోపాటుసామాన్య భక్తుల సౌకర్యార్థం3 కళ్యాణ కట్ట,ప్రత్యేక 300 రూపాయల దర్శనం,వందరూపాయల శీఘ్రదర్శన, ఉచిత దర్శనం,రూ.200 కోడె టికెట్ కౌంటర్స్ ఏర్పాటు. అన్ని శాఖల సమన్వయంతో జాతరకు వెళ్తున్నాం అన్నారు.

### త్రాగునీటి నీటి ఎద్దడి తతెత్తొద్దు

గ్రామ పంచాయతీ ఇతర వనరులను వినియోగించుకోవాలని తెలిపారు. మండల అధికారులు, మిషన్ భగీరథ ఇంజనీర్లు సమన్వయంతో పనిచేస్తూ వేసవి కాలంలో నీటి సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మంచినీటి సరఫరాలో సమస్యలు తలెత్తినపుడు టోల్ ఫ్రీ నెంబర్ 1800 599 4007 కు తెలియజేయాలని అన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో మిషన్ భగీరథ నిజామాబాద్ సర్కిల్ ఎస్ఈ కే.రాజేంద్ర కుమార్, బాన్సువాడ ఆర్మూర్ మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ లు స్వప్న, నరేష్, మిషన్ భగీరథ కామారెడ్డి ఇంట్రా ఈఈ డి.రమేష్ లు పాల్గొన్నారు.

### యూరియా కోసం బారులు తీరిన అన్నదాతలు

ఎక్కువగా వరికి బదులుగా మొక్కజొన్న సాగు చేయడంతో యూరియా డిమాండ్ పెరిగిందని తెలిపారు. వ్యవసాయ అధికారుల సూచనల ప్రకారం యూరియా వాడాలని రైతులకు సూచించారు.

### పోలింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

బాక్సులను కౌంటింగ్ కేంద్రాలకు తరలించాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన సిబ్బందిని నియమించి అవసరమైన శిక్షణ అందించామని అన్నారు. ఎస్. డి. సి. శ్రీరాములు, కలెక్టరేట్ సూపరెంటెంట్ విజయ్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## వీదేశాలకు పంపుతామని మోసం వ్యక్తి రిమాండ్

**వేములవాడ(జనంసాక్షి)**వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లికి చెందిన పొన్నాల కనుకయ్య , మొగిలి రామస్వామి అను వ్యక్తులను ఖతార్ దేశానికి వర్క్ వీసా మీద పంపిస్తానని హుమాయున్ నగర్ హైదరాబాద్ కి చెందిన షేక్ షాజహాన్ బేగం అలియాస్ షేక్ ఫాతిమా అనునామె మాయ మాటలు చెప్పి వారిని నమ్మించి ఒక్కొక్కరివద్ద వద్ద రూ.1,15,000/- తీసుకుని వారిని వర్క్ వీసా పై పంపించకుండా వారి డబ్బులు కూడా తిరిగి ఇవ్వకుండా మోసం చేసినీది. ఈమె ఇలాగే వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో, కరీంనగర్ జిల్లాకు చెందిన వారిని మరి కొంతమందిని కూడా ఇలాగే మోసం చేసిందని తెలిసింది. బాధితుల నుండి ఫిర్యాదు తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. ఇంకా ఎవరైనా ఈమె ద్వారా మోసపోయినటువంటి బాధితులు ఉంటే వేములవాడ టౌన్ పోలీస్ లను సంప్రదించాలని వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ బి వీరప్రసాద్ తెలిపారు.



## జీఎం పదోన్నతిపై వెళ్తున్న అధికారికి సన్మానం

**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :** సింగరేణి ఓసీపీ-3 ప్రాజెక్టులో ప్రాజెక్టు అధికారిగా విధులు నిర్వహించి జీఎంగా పదోన్నతిపై వెళ్లుతున్న సుంకరి మధు సూధన్‌ని సీఐటీయూ నాయకులు శుక్రవారం పీఓ చాంబర్ ఆయనను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ... సింగరేణిలో అతిపెద్ద ప్రాజెక్టు అయినటువంటి ఓసిపి-3 ప్రాజెక్టును ఆ స్థానాన్ని ఏ మాత్రం తగ్గకుండా బొగ్గు ఉత్పత్తి, భారీ యంత్రాల మరమ్మత్తులు విషయంలో ఎటువంటి పరిస్థితులలోనైనా తనదైన శైలిలో కార్మికులను అసంతృప్తి పరచకుండా సహకరించారని తెలిపారు. మునుముందు ఇంకా ఎన్నో పదవీ బాధ్యతలు స్వీకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-2 ఏరియా సెక్రెటరీ కుంట ప్రవీణ్ కుమార్, పర్స వినేష్, అజ్మీర కిషోర్, శివకుమార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ గుడి పునర్నిర్మాణానికి అనుమతి కోరుతూ ఏఐటీయూసీ వినతి



**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :** రామగుండం-2 ఏరియాలోని 8 ఇంక్లైన్ కాలనీ జయశంకర్‌నగర్‌లో ఉన్న పోచమ్మ గుడి శిధిలావస్థకు చేరగా పునర్నిర్మాణానికి అనుమతి కోరుతూ శుక్రవారం గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు ఆర్జీ-2 జనరల్ మేనేజర్ బండి వెంకటయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. కాలనీ ప్రజలు, భక్తగణం, సభ్యులు గుడి పునర్నిర్మాణం అత్యవసరమని, సదరు ప్రాంత ప్రజల ఆధ్యాత్మిక అవసరాలను తీర్చే విధంగా ఇది ఎంతో కీలకమని జయ శంకర్ నగర్ అభివృద్ధి కమిటీ తరపున నిర్ణయించి కాలనీ అభివృద్ధి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, పోచమ్మ గుడి పునర్ నిర్మాణంకు అనుమతి ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు. ఏఐటీయూసీ బ్రాంచ్ సహాయ కార్యదర్శి శ్యాంసన్, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బీ. అన్నారావు, బ్రాంచ్ సహయ కార్యదర్శి గంధం సాంబ శివరావు, బ్రాంచ్ ఆర్గనైసింగ్ సెక్రటరీ ఆవుల రవికుమార్, నాయకులు సీహెచ్. మహేందర్, టీ.సాంబశివరావు, రాజ్ కుమార్, ఆంజనేయులు, పాల్గొన్నారు.

## అంగన్వాడి ఆయాలు చిన్నారులను శ్రద్ధగా చూసుకోవాలి

**ఎల్లారెడ్డిపేట(జనంసాక్షి):** అంగన్వాడి ఆయాలు అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారులను శ్రద్ధగా చూసుకోవాలని, నిర్లక్ష్యం చేయవద్దని సిడిపివో అధికారిణి ఉమారాణి అన్నారు. ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలంలోని అంగన్వాడీ ఆయాలకు మండల కేంద్రంలో శుక్రవారం సమావేశాలలో మాట్లాడుతూ ముఖ్యంగా అంగన్వాడి ఆయాలు సమయపాలన పాటించి పిల్లలను శ్రద్ధతో చూసుకోవా లన్నారు. వంట చేసేటప్పుడు శుభ్రతను పాటించాలని, అంగన్వాడి టీచర్, అంగన్వాడి హెల్పర్ ఇద్దరు కూడా సఖ్యతతో ఉండి పిల్లలకు చదువులతో పాటు ఆరోగ్యకర జాగ్రత్తలు చూసుకోవాలని సూచించారు. అంగన్వాడి టీచర్, అంగన్వాడి హెల్పర్ ప్రమోషన్, నియామకం, ట్రాన్స్ఫర్ పొందడానికి కావలసిన నియమనిబంధనల గురించి వివరించారు. సూపర్ వైజర్లు గుమ్మడి కళావతి, ఎన్ సంతోషి ఎల్లారెడ్డిపేట, గొల్లపల్లి, వీర్నపల్లి సెక్టార్లలోని అంగన్వాడి ఆయాలు పాల్గొన్నారు.



# 'థ్యాంక్స్ మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్'..

**గోదావరిఖని, జనంసాక్షి:** రామగుండం శాసనసభ్యులు రాజ్‌ఠాగూర్ మక్కాన్‌సింగ్ గెలిచిన సంవత్సరం కాలంలోనే స్థానిక 26వ డివిజన్ లక్ష్మిగణపతినగర్‌లో సుమారు రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి చేశారు. ఆయనకు కృతజ్ఞతగా థ్యాంక్స్ రాజ్‌ఠాగూర్ మక్కాన్‌సింగ్ అని వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. 45వ డివిజన్ కార్పొరేటర్, డివిజన్ ఇంచార్జ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దాసరి ఉమాదేవి సాంబమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. దాసరి సాంబమూర్తి మాట్లాడుతూ గెలిచిన మొదటి సంవత్సరంలోనే ఇచ్చిన మాటను నెరవేర్చుతూ కాలనీలోని 70శాతం అభివృద్ధి పనులు పూర్తి చేయించారు. అభివృద్ధికి అంబాసిడర్ రామగుండం పునర్నిర్మాణ అభివృద్ధి ప్రధాత రాజ్‌ఠాగూర్ మక్కాన్ సింగ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు




గుంపుల తిరుపతి, కాలనీ అధ్యక్షులు గోలి సతీష్, ప్రధాన కార్యదర్శి రంగు శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లంబు సత్యనారాయణరెడ్డి, చింతల రాజిరెడ్డి, రఘుపతి, లక్ష్మణ్, సాంబమూర్తి, ఐలయ్య, రమేష్, వెంకటేశ్వర్లు, నాగేశ్వర్రావు, సాగర్, సమ్మయ్య గౌడ్, ప్రశాంతి, లక్ష్మి, పుష్ప, చిత్ర సుధా, విజయలక్ష్మి, నిర్మల, లహరిక, వేదలక్ష్మి, శ్రావణి, పాతపెల్లి రవి, పడాల శంకర్, పాతపెల్లి రాయమల్లు, తోకల మధుసూదనరెడ్డి, కైలాసం, కొమురయ్య, జనార్ధన్, శ్రీధర్, రజినీకాంత్, రాజయ్య, అధిక సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి పోలీస్ హెడ్ కానిస్టేబుల్ పాషా



**ఎల్లారెడ్డిపేట(జనంసాక్షి):** మండల కేంద్రంలోని వీర్నపల్లి ఆటో స్టాండ్ వద్ద శుక్రవారం కమ్యూనిటి మీటింగ్ నిర్వహించి యువత మత్తుపదర్థాలకు దూరంగా ఉండాలని పోలీస్ హెడ్ కానిస్టేబుల్ పాషా యువకులకు, ఆటో డ్రైవర్లకు సూచించారు. గంజాయి తాగుతున్నారు సార్, గంజాయి తాగుతున్నారు సార్ గిద్ద చెరువు వద్ద తాగుతున్నారు సార్, అక్కడ తాగుతున్నారు సారు, ఇక్కడ తాగుతున్నారు అని చెప్పుడే తప్పా పక్కా సమాచారం ఇచ్చేవాళ్లు లేరని పక్కా సమాచారం పోలీసులకు ఇవ్వాలని అట్టి వ్యక్తుల పేర్లను గోప్యాంగా ఉంచుతామన్నారు. యువత గంజాయి, మత్తుపదర్థాలు ఈ విధంగా సేవించి చెడిపోతున్నారన్నారు. యువత సక్రమంగా, నిజాయితిగా ఉంటే దేశం, కుటుంబ సభ్యులు బాగుపడుతారన్నారు. మీరు సెల్ ఫోన్‌లను వాడేటప్పుడు లాక్ సిస్టంను ఉపయోగించు కోవాలన్నారు. పిల్లలు ఇంటికి వచ్చిన తరువాత సెల్ ఫోన్ లాక్ తీయాలని అన్నారు. వెయ్యి రూపాయల డబ్బా ఫోను కొనిస్తే మా పిల్లలు వినడం లేదని ఒక అతను ఎదురు ప్రశ్నించగా మీ పిల్లల భవిష్యత్తు మీ చేతుల్లో ఉంటుందని చూసుకునే బాధ్యత మీదే ఉంటుందని హెడ్ కానిస్టేబుల్ పాషా అతనికి సూచించారు. ఒకవేళ పిల్లలు రాత్రివేళ వెళ్లితే ఎక్కడికి వెళుతున్నాడో అక్కడ అడ్రాస్ తెలుసుకొని అక్కడికి వచ్చి నేను చూస్తాను అని భయం చెప్పాలని అన్నారు. ఈ సమావేశంలో కానిస్టేబుల్ కమలేష్, ప్రశాంత్, సాయి, విహార్ పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కబ్జా చేసిన భూమి స్వాధీనం

ఎల్లారెడ్డిపేట(జనంసాక్షి): రాజన్నసిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య చేసిన భూ కబ్జాలను అధికారులు స్వాధీనం చేసుకోవడం జరిగిందని, ఇంకా భూకబ్జాలు ఉన్నాయని వాటిని కూడా త్వరలో స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని, పోలీసులు అరెస్ట్ చేస్తారని ముందుగా హైకోర్టు నుండి బెయిల్ తీసుకొని తిరుగుతున్నాడని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో నర్సయ్య మాట్లాడుతూ సింగారం గ్రామ సమీపంలో గల మైసమ్మ చెరువులో 199 సర్వే నంబర్ లో 8 ఎకరాల భూమిని తోట ఆగయ్య కొనుగోలు చేసి, అదనంగా ఎరకరం భూమిని కబ్జా చేయడం జరిగిందన్నారు. ఈ విషయంపై సింగారం గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా స్పందించి గురువారం మండల తహశీల్దార్ రామచంద్రం, ఆర్ఐ, సర్వేయర్లతో విచారణ జరిపించి సర్వే నిర్వహించగా ఎకరం భూమి ఆక్రమణకు గురైనట్లు అధికారులు తేల్చడంతో చెరువు భూమి నుండి జెసిబి యంత్రంతో కందకం తవ్వించి స్వాధీనం చేసుకున్నారు. ఆగయ్య ఇలా ఎన్నో అక్రమాకు పాల్పడ్డాడన్నారు. సిబిసిఐడి విచారణ జరిపించాలని అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గుండాటి రాంరెడ్డి, జిల్లా కార్యదర్శి గిరిధర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, నాయకులు శ్రీనివాస్, గంట అంజయ్య, రాజుకుమార్, బుచ్చాగౌడ్, ఎండి రఫీక్, నల్ల పరుశురాములు పాల్గొన్నారు.




## కాలువలో పోయిన భూమికి డబ్బులు చెల్లిస్తాం

తాడువాయి(జనంసాక్షి):కాలేశ్వరం ప్రాజెక్టు కాలువలో భూమిపోయిన రైతులకు నష్టపరిహారం డబ్బులు చెల్లిస్తామని రెవిన్యూ అదనపు కలెక్టర్ విక్టర్ తెలిపారు బ్రహ్మజీ వాడి గ్రామంలో ఆయన రైతులతో సమావేశమై మాట్లాడుతూ కాలువలో భూమి కోల్పోయిన రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం పరిహారం చెల్లిస్తామని తెలిపారు రైతులు ఇందుకు సహకరించాలని కోరారు తాసిల్దార్, అధికారులు పాల్గొన్నారు

## ఘన సన్మానం

కథలాపూర్(జనంసాక్షి):కథలాపూర్ మండలం లోని, పిసిసి కార్యవర్గ సభ్యులుతొట్ల అంజయ్యని పోతారం గ్రామంలో వీడిసి ఆధ్వర్యంలో మహాశివరాత్రి జాతర ఉత్సవ కమిటీ సభ్యులుగా నియమితులైన సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది. తొట్ల అంజయ్య మాట్లాడుతూ రాజరాజేశ్వర దేవాస్థానం ఉత్సవ కమిటీ సభ్యునిగా నన్ను నియమించిన దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆదిశ్రీను కి ధన్యవాదములు తెలియజేశారు.





## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థికే పట్టం కట్టండి

**కథలాపూర్(జనంసాక్షి):** జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం తాండ్రియాల గ్రామములో భారతీయ జనతా పార్టీ గ్రాడ్యుయేట్ అభ్యర్థి చిన్నమైలు అంజి రెడ్డి, టీచర్స్ అభ్యర్థి మల్క కొమురయ్య కి ఓటు వేయాలని ఓటర్స్ ని కలసి అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్యాల మారుతి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వర్రావు,కాసోజీ ప్రతాప్,పిడుగు ఆనంద్ రెడ్డి, మామిడిపెల్లి ప్రవీణ్, సునీల్,లక్ష్మణ్, రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధి కోసం విరాళం



**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :** మహాశివరాత్రి సందర్భాన్ని పురస్కరించుకొని సాంబమూర్తి దేవాలయం రచ్చపల్లి గ్రామంలోగల దేవాలయానికి మాజీ కొండగట్టు దేవస్థానం డైరెక్టర్ జక్కుల దామోదర్ రావు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయంలో పలు అభివృద్ధి పనులకు తన వంతుగా విరాళంగా 30వేల రూపాయలను ఆలయ చైర్మన్ పెర్క రవీందర్, వైస్ చైర్మన్ గుండా రవీందర్,చింతల తిరుపతిలకు నగదుగా అందజేసినట్లు దామోదర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడెపు అఖిల్, సంగెం అభిరామ్, గుండా చందు, మోర సాయి కోల సత్యనారాయణ, మెరుగు లసుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ఏరియా-1లో క్వార్టర్స్ కౌన్సెలింగ్..



**గోదావరిఖని, జనంసాక్షి:** సింగరేణి రామగుండం ఏరియా-1లో విధులు నిర్వహిస్తున్న అన్ని గనులు..డిపార్ట్‌మెంట్‌లలో వివిధ క్యాటగిరిలలో పనిచేస్తున్న (ఎన్.సి.డబ్ల్యూ.ఏ) క్యాటగిరి-1 నుంచి క్యాటగిరి-6 వరకు గల ఉద్యోగులకు స్థానిక ఆర్.సి.ఓ.ఏ. క్లబ్‌లో క్వార్టర్స్ అలాట్‌మెంట్ కమిటి ఆద్వర్యంలో క్వార్టర్స్ కౌన్సెలింగ్ శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్‌జీ-1 యస్ఓటు జిఎం గోపాల్‌సింగ్ హాజరై కౌన్సెలింగ్ నిర్వహించారు. క్వార్టర్ కౌన్సెలింగ్‌లో గాంధీనగర్, శారదానగర్, మిలీనియం, పవర్‌హౌస్‌కాలనీ, విఠల్‌నగర్, తిలక్‌నగర్, బస్టాండ్‌కాలనీలలోని డి, టి-2, ఎంబి, ఎస్టీ-2 టైప్ క్వార్టర్‌లకు కౌన్సెలింగ్ చేపట్టారు. క్వార్టర్స్ కౌన్సెలింగ్‌లో మొత్తం 348 క్వార్టర్‌లకు గాను 223 మంది దరఖాస్తు చేసుకున్నారు. క్వార్టర్‌లను అర్హత..క్యాటగిరిని, పదవిని బట్టి క్వార్టర్ లను ఇచ్చామని అధికారులు తెలిపారు. క్వార్టర్స్ కౌన్సెలింగ్‌ను పూర్తి పారదర్శకంగా అధికారుల సమక్షంలో నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోషం, డిజియం (పర్సనల్) కిరణ్ బాబు, సీనియర్ పర్సనల్ అధికారి హనుమంతరావు, సంక్షేమాధికారులు, ఇక్బాల్‌షరీఫ్, రవీందర్, క్వార్టర్స్ సెక్షన్ సిబ్బంది శ్రీనివాస్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రసన్న హరికృష్ణకు గోప కరీంనగర్ ఉమ్మడి జిల్లా సంపూర్ణ మద్దతు

- గోప నాయకులు బుర్ర జగదీశ్వర్ గౌడ్

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :**నిరుద్యోగులకు, విద్యార్థులకు బలహీన వర్గాల ప్రజలకు ఉచిత సేవలు అందిస్తూ.. వారి హక్కుల కొరకు పోరాటం చేస్తున్న ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామా బాద్, అదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పులి ప్రసన్న హరికృష్ణకు కరీంనగర్ జిల్లా గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (గోప) పక్షాన సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని గోప కరీంనగర్ ఉమ్మడి జిల్లా నాయకులు బుర్ర జగదీశ్వర్ గౌడ్ తెలి పారు. జిల్లా కేంద్రంలోని తమ స్వగృహంలో సమావేశం నిర్వహించి ప్రసన్న హరికృష్ణకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. నిరుద్యో గుల కోసం19 సంవత్సరాల ఉద్యోగ జీవితాన్ని



తృణప్రాయంగా వదిలిన ఘనత ప్రసన్న హరికృష్ణది అన్నారు. ఉద్యోగం సంపాదించిన 2008 నుండే ఆయన సంపాదిం చిన జీతంలో 30 శాతం నిరుద్యో గులకు, ఉద్యోగులకు ఉచిత పుస్తకాల పంపిణీచేస్తూ.. ఉదార గుణాన్ని చాటారన్నారు. దాదాపు విన్నర్స్ పబ్లికేషన్స్ ద్వారా 30 వేల మంది నిరుద్యోగులకు గ్రూప్ వన్, టు, త్రీ, ఫోర్, ఎస్సై, కానిస్టేబుల్ జూనియర్ లెక్చరర్లుగా తీర్చిదిద్దిన ఘనత ఆయనదని కొనియాడారు. పట్ట బద్రుల సమస్యలు తెలిసిన బీసీ ముద్దుబిడ్డ అని ఎలాంటి లాభాపేక్షను ఆశించకుం డా నిరుద్యోగుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రసన్న హరికృష్ణకు సీరియల్ నెంబర్ 3పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి శాసన మండలికి పంపించాలని విజ్ఞప్తి చేశారు.

## పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధి శిబిరం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర పశు గణాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో జిల్లా పశు గణాభివృద్ధి సంఘం నిజామాబాద్ మరియు పశుసంవర్ధక శాఖ కామారెడ్డి వారి సహకారంతో ఉచిత గర్భకోశ వ్యాధి ఉచిత శిబిరం మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో డాక్టర్స్ రవికిరణ్, అనిల్ రెడ్డి, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికిరణ్ మాట్లాడారు. పశుసంవర్ధక శాఖ కామరెడ్డి వారి సహకారంతో ఆరో వార్డు సరంపల్లి గ్రామంలో ఉచిత పశు గర్భకోశ వ్యాధి ఉచిత శిబిరం నిర్వహించడం జరిగిందని తెలిపారు. గేదెలకు రైతులు సెక్స్ సార్టేడు సెమీన్ వాడడం ద్వారా ఎక్కువ శాతం గేదెలకు ఆడదూడలు పుట్టడం జరుగుతుందని , ఇది చాలా విజయవంతంగా అయిందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం విజయ డైరీ గ్రామ అధ్యక్షులు ఆకుల రవికుమార్ మాట్లాడారు. రైతుల కోరిక మనకు డాక్టర్స్ రవికుమార్ ,అనిల్ రెడ్డి, మరి సిబ్బందితో వచ్చి ఆరో వార్డు సరంపల్లి గ్రామంలో ఉచిత పశు గర్భకోశ వ్యాధి ఉచిత శిబిరం నిర్వహించినందుకు డాక్టర్స్ వారి సిబ్బందికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు



తెలుపుతున్నమన్నారు. ఎప్పుడు పిలిచిన కూడా అందుబాటులో ఉంటూ మాకు సేవలందిస్తున్నటువంటి డాక్టర్స్ రైతుల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్న మన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ విజయ డైరీ పాలకేంద్రం జనరల్ సెక్రెటరీ రాజ గోపాల్,, శ్రీనివాస్,, మామిండ్ల నర్సింలు,, బాలరాజు, నాగరాజు, బాల నరసింహులు, అంజన్ కుమార్, రాకేష్, మారుతి, పాలకేంద్రం సంఘ సభ్యులు రైతులు, పశుసంవర్ధక సిబ్బంది మోహిన్ పాషా, ప్రవీణ్ గౌడ్, గోపాలమిత్రు సభ్యులు శ్రీనివాస్, బాలయ్య, రమేష్, బాబగౌడ్ పాల్గొన్నారు.

## భాజాపా ఎమ్మెల్సీ గెలుపుకు కొనసాగుతున్న ప్రచారం

**బిచ్కుంద, ఫిబ్రవరి (జనంసాక్షి) :**కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయ బిజెపి అభ్యర్థులైనటువంటి మల్కా కొమురయ్య మరియు డాక్టర్ అంజిరెడ్డిలను టీచర్స్ మరియు పట్టబద్రులు అందరూ క్రమ సంఖ్య ఒకటికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని జుక్కల్ మండలంలో విద్యాసంస్థలు పాఠశాలలో మేధావి వర్గానికి చెందిన ఉపాధ్యాయులను పట్టభద్రులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేయమని ప్రచారం చేయడం జరిగింది. ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా భాజాపా శ్రేణులు పార్టీ ప్రచారం చేస్తున్నారు. ప్రచారంలో యూత్ ఫోరం సభ్యులు జాదవ్ సాయి కరణ్, దేవి దాస్, చౌదరపు శుభం బాలాజీ ఆయిల్వార్ మారుతి మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పేద బిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయంగా బియ్యం అందజేసిన

**కొమ్మిడి రాకేష్ రెడ్డి వీణవంక,(జనంసాక్షి) :** వీణవంక మండలంలోని కోర్కల్ గ్రామానికి చెందిన నిరుపేదరికంలో కుటుంబం జీవనం సాగిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన ఎండి. రిజ్వానా ఆడబిడ్డ వివాహం ఇదే నెల 23వ తేదీ ఆదివారం రోజు ఉండగా ఈ వివాహానికి గ్రామంలోని కొంతమంది దాతల సహకారంతో వివాహం చేయనున్నారు.ఈ విషయాన్ని కోర్కల్ గ్రామానికి చెందిన కొంతమంది గ్రామస్తులు కొమ్మిడి రాకేష్ రెడ్డికి దృష్టికి తీసుకువెళ్లగా వారి యువ సైన్యం 75 కిలోల బియ్యాన్ని ఆర్థిక సాయంగా అందజేశారు.రిజ్వాన తండ్రి ఇబ్రహీం గత ఐదు సంవత్సరాల క్రితం మృతి చెందాడు.వారూ నిరుపేదరికంలో కుటుంబం జీవనం సాగిస్తున్నారు.ఈ కార్యక్రమంలో రాకేష్ రెడ్డి యువ సైన్యం వ్యవస్థాపకులు పోతరవేన సతీష్ కుమార్,మల్లారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి,రామ్ గోపాల్ రెడ్డి,మర్రి కుమార్,పల్లెర్ల కిరణ్,మద్దుల ప్రశాంత్,విద్యాసాగర్,చిలివేరి రమేష్,ఎండి షాబొద్దీన్, తిరుపతి,రాకేష్, రాజలింగు,మునీర్, అంకుష్,సమ్మయ్య,బీరయ్య,శివ, మహమ్మద్ అజారుద్దీన్,జగన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన అధికారులు





**పెద్ద కొడప్గల్, ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను శుక్రవారం మండల ప్రత్యేక అధికారి కిషన్ తహాసిల్దార్ దశరథ్, ఎంపీడీవో లక్ష్మీకాంత్ రెడ్డిలతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ శ్రీనివాస్, అధ్యాపక బృందం,ఉన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**పెద్ద కొడప్గల్ ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు, ఉన్నారు.



# మతి స్థిమితం కోల్పోయి మాట్లాడుతున్న పుట్ట మధు

- చదువు రాని వ్యక్తికి ఏమి తెలుస్తుంది చదువు విలువ
- జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం
- ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ

**ముత్తారం, ఫిబ్రవరి 21(జనంసాక్షి) :**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మతి స్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, చొప్పరి సదానందం ముత్తారం కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు.శుక్రవారం రోజున ముత్తారం మండల కేంద్రం కాసార్ల గడ్డలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శ్రీపాదరావు ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు కరెంటు లేని గ్రామాలకు కరెంటు ఏర్పాటు అనేక కృషి చేశారని గ్రామీణ ప్రాంత ప్రజలు బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుకునేందుకు గ్రామాలలో ముందుగా ప్రైమరి స్కూల్‌లు మంజూరు చేయించి వాటిని తరువాత ఉన్నత పాఠశాలలుగా మార్పించినటువంటి ఘనత శ్రీపాద రావుది అని అన్నారు. శ్రీపాదరావు మంథని నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా కొనసాగుతున్న సమయంలో పుట్ట మధు ఎన్ఎస్ యూ ఐ కార్యకర్త గా ఉన్న విషయం గుర్తు చేసుకో అన్నారు. ఆ రోజుల్లో భూములు లేని వారికీ భూములు పంపిణి తో పాటు చదువుకున్న చాలా మందికి ఉమ్మడి జిల్లాలో ఉద్యోగాలు సైతం పెట్టించిన ఘనత శ్రీపాద రావుదే అని అన్నారు. శ్రీపాదరావు తదనంతరం అతని తనయుడు శ్రీధర్ బాబు సైతం తండ్రి బాటలో నడుస్తూ ఆయన మొదటి సారి ఎమ్మెల్యే అయినా తరువాత అప్పుడు టిడిపి ప్రభుత్వం ఉందని ఆ తరువాత రెండవ సారి ఎమ్మెల్యే అయినా తరువాత పేద వారికీ విడతల వారీగా భూ పంపిణి కార్యక్రమం చేయడం జరిగిందని అన్నారు. ప్రతి పెదవాడికి చదువును అందుబాటులో ఉంచాలానే ఉద్దేశ్యంతో ఉమ్మడి రాష్ట్రంలో ఎక్కడ లేని విద్యాసంస్థలను మంథని నియోజకవర్గంలో నెలకొల్పాలనే ఉద్దేశ్యంతో ఆనాడు మంత్రి శ్రీధర్ బాబు JNTU ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. చదువు కొని వారికీ చదువు విలువ ఏమి తెలుస్తుంది అని ఆనాడు JNTU ప్రిన్సిపాల్ మీద ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసింది నువ్వు కాదా అని అన్నారు. పుట్ట ఎమ్మెల్యే అయ్యాక వందలాది మందిని JNTU నుండి తీసివేస్తే వారందరూ రోడ్డున విషయాలు గుర్తు చేశారు. మంథని, ముత్తారం, కమాన్ పూర్,మంథని మండలాల కు శ్రీపాద ఎల్లంపల్లి నుండి రెండు టీఎంసీల నీటిని తీసువచ్చిన ఘనత శ్రీధర్ బాబుదేనాని మొన్నటికి మొన్న సాగు నీరు రైతులు వద్దు అనే వరకు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వం దేనిని అన్నారు. ఒకప్పుడు సస్య శ్యామలంగా ఉన్న ఈ ప్రాంతం ను పుట్ట ఎమ్మెల్యే జడ్పి చైర్మన్ అయ్యాక నడి రోడ్డు పై మర్డర్ లు చేయించే ప్రాంతంగా మంథని నియోజకవర్గంను బ్రష్టు పట్టించవని అన్నారు. మంథని ప్రాంతానికి పారిశ్రామిక వేత్తలు రావాలంటే భయంతో వణుకుతున్నారని అయిన కూడా శ్రీధర్ బాబు ఈ ప్రాంతం అభివృద్ధి చేయడం కోసం మంథని ప్రాంతంలో పరిశ్రమలు నెలకొల్పి ఇక్కడ ఉన్న నిరుద్యోగులకు ఊపాది కల్పించాలని చూస్తున్నారని అన్నారు. దుద్దిళ్ళ కుటుంబం ముందు నుండే ఉన్నతనైనా కుటుంబం అని ఆనాడే వందల ఎకరాలు ఉన్న కుటుంబం సేవ చేసి ఇప్పుడు 20నుండి 30 ఎకరాలకు వచ్చింది అని అన్నారు.ఇదే కుటుంబం నిన్ను ఎంపిటిసి, ఎంపీపి, జడ్పిటిసి చేసింది నిజం కాదా అన్నారు. నీరు పెద కుటుంబం కు చెందిన నువ్వు ఒక్కసారి ఎమ్మెల్యే అయినా నీకు వందల




ఎకరాలు, ఇంద్ర భవనం, ఫామ్ హౌస్‌లు ఎక్కడివి అన్నారు. ఇప్పటికైనా దుద్దిళ్ళ కుటుంబం మీద అసత్యపు ఆరోపణలు మానుకో అస్సలు ఆ మాటలు అనడానికి ముందుగా ని మనస్సే ఒప్పుకోదని అన్నారు. మరొక్క సారి తప్పుగా మాట్లాడితే సహించేది లేదని అగ్రహాం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సేల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, ముత్తారం మండల ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి,కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎడవెన సంపత్,యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కతట్ల వినీత్,గ్రామ శాఖ అధ్యక్షుడు అనుము సమ్మయ్య నాయకులు మోహన్ రెడ్డి, లక్కం ప్రభాకర్,తటిపాముల శంకర్,రాజు,కుమార్, తిరుపతి ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి పట్టణంలో నిరంతర పరిశుద్ధ నిర్వహణ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :**కామారెడ్డి పట్టణంలో నిరంతర పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కామారెడ్డి పట్టణంలోని విద్యానగర్, వార్డు నేం 12, రామారెడ్డి బై పాస్ ప్రాంతంలో కలెక్టర్ పర్యటించి మున్సిపల్ అధికారులకు పలు ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటింటి చెత్త సేకరణ ప్రతీరోజూ నిర్వహిస్తే వీధుల్లో గృహిణులు చెత్త వేయరని, ప్రతీరోజూ ప్రతీ ఇంటి నుండి తడి పొడి చెత్తను మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది సేకరించాలని అన్నారు. రోడ్లపై వేయకుండా చెత్త బుట్టలో వేసే విధంగా అవగాహన కల్పించాలని, ప్రచారం నిర్వహించాలని సూచించారు. మున్సిపల్ ఆధీనంలోని ఖాళీ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా ఆయా వార్డు అధికారులు, మున్సిపల్ అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఇంటింటి నుండి సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలని, సేగ్రిగేషన్ చేయాలని తెలిపారు. దుకాణ సముదాయల్లోని చెత్తను ప్రతీరోజూ సేకరించాలని, రోడ్డుపై చెత్త వేసే వారికి మొదట అవగాహన కల్పించాలని, ఆ తదుపరి కూడా చెత్తను రోడ్లపై వేస్తే మున్సిపల్ యాక్ట్ ప్రకారంగా చర్యలు తీసుకోవాలని, ,తెలిపారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న నాలాల్లోని చెత్తను తొలగించాలని తెలిపారు. దోమలు వ్యాప్తి చెందకుండా చూడాలని, నాలాల్లో చెత్త వేయకుండా ప్రజలకు తెలియపరచాలని అన్నారు.మున్సిపల్ టాక్స్ వసూలు చేయాలనీ, ఏరియర్స్‌తో సహా వసూలు చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజేందర్ రెడ్డి, డిప్యూటీ ఈఈ వేణుగోపాల్, ఏఈఈ శంకర్, శానిటరీ ఇన్స్పెక్టర్, ఉన్నారు.

# కృష్ణవేణి విద్యాసంస్థలలో మేకిన్ ఇన్ ఇండియా




**గోదావరిఖని, (జనంసాక్షి):** పారిశ్రామిక ప్రాంతంలోని కృష్ణవేణి విద్యాసంస్థలలో మేకిన్ ఇన్ ఇండియాలో భాగంగా కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ మంజుల-శ్రీనివాస్‌రెడ్డి పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్‌ను అందించడానికి జిల్లాలో మొదటిసారిగా మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని వైజ్ఞానిక తపస్వి ఎస్-ఫౌండేషన్ ఫౌండర్ సైంటిస్ట్ మల్లేశం పర్యవేక్షణలో శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎల్ ఈ డి బల్బ్‌ను సులభంగా తయారు చేసే పద్ధతిని వైజ్ఞానిక తపస్వి ఎస్-ఫౌండర్ సైంటిస్ట్ మల్లేశం విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గోదావరిఖని ప్రెస్‌క్లబ్ జనరల్ సెక్రెటరీ పందిళ్ల శ్యామ్‌సుందర్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రెసిడెంట్ భైరం సతీష్, జనరల్ సెక్రెటరీ మామిడి సత్యనారాయణ పాల్గొన్నారు.కార్యక్రమాన్ని కృష్ణవేణి విద్యాసంస్థలలో నిర్వహించిన డైరెక్టర్ మంజుల-శ్రీనివాస్‌రెడ్డిని అభినందించారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కృష్ణవేణి విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, రాజిరెడ్డి, సత్యనారాయణ, శైలజను ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

# శ్రీవాణి డిగ్రీ పీజీ కళాశాల సుల్తానాబాద్‌లో ట్రెడిషనల్ డే సెలబ్రేషన్స్

- భారతదేశం లోని విభిన్న సాంప్రదాయాల ఆవశ్యకత విద్యార్థులకు తెలియజేయాలి
- కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక







**సుల్తానాబాద్,ఫిబ్రవరి 21(జనంసాక్షి) :** శుక్రవారం రోజున సుల్తానాబాద్‌లోని స్థానిక శ్రీవాణి డిగ్రీల,పీజీ కళాశాలలో ట్రెడిషనల్ డే సెలబ్రేషన్స్ అంగరంగ వైభవంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు అన్ని అంశాలపై అవగాహన కల్పించడానికి మన దేశంలోని వివిధ రాష్ట్రాల సంస్కృతి సాంప్రదాయాలు విద్యార్థులకు తెలియపరచడానికి కళాశాలలో ట్రెడిషనల్ డే సెలబ్రేట్ చేయడం జరిగిందని తెలపడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్ మాట్లాడుతూ విద్యార్థులు ట్రెడిషనల్ డేలో భాగంగా వివిధ రాష్ట్రాల వేషధారణతో పాటు వివిధ రాష్ట్రాల వంటకాలను వివిధ సంస్కృతులను తెలియజేసే పోస్టర్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేయడం జరిగింది అని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బాలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థులతో పాటు జూనియర్ కళాశాల విద్యార్థులకు కూడా అవగాహన కల్పించడానికి ఇంటర్ విద్యార్థులను కూడా భాగస్వాములు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# ముస్తాబాద్‌లో ధర్నా చేస్తున్న రైతులు





**ముస్తాబాద్,ఫిబ్రవరి (జనంసాక్షి):**పొట్టదశకు వచ్చిన వరి పంటను కాపాడుటకు ముస్తాబాద్ పెద్ద చెరువు నీరు విడుదల చేయాలని రైతులు రహదారిపైబైఠాయించి ధర్నా చేశారు. మండలంలోని పోతువెల్ గన్నవారిపల్లె నరసింహుల తండా మామిళ్లవారిపల్లె రైతులు వేసిన పంటలు నీరు లేక వాడిపోతున్నాయని వెంటనే ముస్తాబాద్ చెరువు నీటిని ఎల్లమ్మ వాగులోకి పంటలను కాపాడాలని రైతులు నీటిపారుదల శాఖ అధికారులను గత వారం రోజుల నుండి కోరుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు శుక్రవారం ముస్తాబాద్ గ్రామపంచాయతీలో ముస్తాబాద్ నక్క వాగు సరిహద్దు గ్రామాల ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి ముస్తాబాద్ పెద్ద చెరువు నీరు విడుదల విషయమై చర్చించగా ముస్తాబాద్‌కు చెందిన నాయకులు నీటిని వదలమని తెలపడంతో రైతులు రహదారిపై బైఠాయించి ధర్నా చేశారు మల్లన్న సాగర్ నీరు ముస్తాబాద్ చెరువులోకి వస్తుందనిపై నుండి వచ్చే నీటిని దిగువకు వదిలి వేసిన పంటలు కాపాడాలని రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు స్థానిక తహసిల్దార్ సురేష్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని అధికారులతో మాట్లాడి రైతులను సందడించారు ఈ కార్యక్రమంలో ధర్నా చేసిన రైతులతో పాటు మండల బిజెపి నాయకులు మద్దతు పలికారు

# రక్తదానంతో ఆదర్శంగా జమీల్ హైమద్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :**కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో అనీమియా వ్యాధితో బాధపడుతున్న శిల్పకు బి పాజిటివ్ రక్తం అవసరం కావాలని వారి కుటుంబ సభ్యులు సంప్రదించడంతో వారికి కావలసిన రక్తాన్ని కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ 28వ సారి ప్రభుత్వ వైద్యశాలలోని రక్తనిధి కేంద్రంలో శుక్రవారం రక్తదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ నేటి సమాజంలో కొందరూ ప్రభుత్వ ఉపాధ్యాయులు సంఘాల ముసుగులో పాఠశాలలకు వెళ్లకుండా,రియల్ ఎస్టేట్ వ్యాపారాలు,ప్రైవేటు కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తూ సమాజంలో చెడ్డ పేరు తీసుకువస్తుంటే,జమీల్ హైమద్ మాత్రం ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉండి ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడమే కాకుండా,తలసేమియా చిన్నారులకు మెగా రక్తదాన శిబిరాలను విజయవంతం చేస్తూ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించుకొని ఉపాధ్యాయ లోకానికే ఆదర్శంగా నిలిచాడని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాదిక్ అలీ,,సంతోష్,, టెక్నీషియన్ అమర్,లు పాల్గొన్నారు.

# పచ్చీస్ ప్రభారీల మీటింగ్‌కు తరలివెళ్లిన అంతర్గం బీజేపీ నాయకులు



**రామగుండం, (జనంసాక్షి):**పెద్దపల్లి నందన గార్డెన్‌లో ఈరోజు జరిగిన పచ్చీస్ ప్రభారీల సమావేశం కు అంతర్గం మండలం నుండి తరలి వెళ్లారు. అట్టి సమావేశంకు ముఖ్య అతిథిగా కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గారు హాజరై దిశ నిర్దేశం చేశారు..బీజేపీ మండల అధ్యక్షులు బోడకుంట సుభాష్, బాలసాని సత్యం, మాడ అనిల్ రెడ్డి, మాడ ప్రభాకర్ రెడ్డి, పసుల రాజశేఖర్, కొల్లూరి లక్ష్మణ్, మీడివెల్లి అంజి, కందుల సత్తయ్య, శాఖపురం కుమార్, తోటపల్లి సతీష్, చిలువేరు కుమార్, శ్రీకాంత్, తీగుట్ల నవీన్‌లు ఉన్నారు.

# క్యాంటిన్ తనిఖీ చేసిన జీఎం



**గోదావరిఖని, (జనంసాక్షి):** రామగుండం ఏరియా-1 పరిధిలోని జీడీకే.ఓసీపీ-5 క్యాంటిన్‌లో శుక్రవారం జీఎం డి.లలిత్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఉద్యోగులకు పెడుతున్న భోజనం, అల్పహారాన్ని రుచిచూసి పరిశీలించారు. అనంతరం నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అతని వెంట ప్రాజెక్ట్ అధికారి చంద్రశేఖర్, సీనియర్ సర్వే అధికారి దీటి చంద్రమౌళి, వెల్ఫేర్ ఆఫీసర్ ఫిరోజ్, గుర్తింపు సంఘము నాయకులు అరెల్లి పోశం, మహేష్, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్‌ప్రసాద్ కాంగ్రెస్ ముఖ్యనేతలతో భేటీ

- పలు అంశాలపై చర్చ



**గోదావరిఖని,(జనంసాక్షి):**ఢిల్లీ పర్యటనలో భాగంగా ఏఐసీసీ ముఖ్య నేతలు ఎంపీ కేసీ వేణుగోపాల్,ఏఐసీసీ జనరల్ సెక్రటరీ గులాం మహమ్మద్‌మీర్ సీఎల్పీ (జమ్మూకాశ్మీర్), ఎఐసీసీ జనరల్ సెక్రటరీ దీపాదాస్ మున్షితో ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్,తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి ఛైర్మన్ జనక్‌ప్రసాద్ భేటీ అయ్యారు.పలు అంశాలపై చర్చించారు.న్యూఢిల్లీలో రాజీవ్‌గాంధీ నియమించిన యూత్ కాంగ్రెస్ కో-ఆర్డినేటర్లు అందరూ కలసి ఏఐసీసీ ముఖ్య నేతలతో భేటీ అయ్యారు.భేటీ అయిన వారిలో ఎంపీ కేసీ వేణుగోపాల్, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ గులాం మహమ్మద్‌మీర్ సీఎల్పీ (జమ్మూ కాశ్మీర్), ఎఐసీసీ జనరల్ సెక్రటరీ దీపాదాస్ మున్షితో భేటీ అయ్యారు.రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, స్థానిక సంస్థల ఎన్నికలు, దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గుగని కార్మికుల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమలో కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# తహసిల్దార్ రామచంద్రరావును కలిసిన నేతలు



**సుల్తానాబాద్,(జనంసాక్షి) :** నూతనంగా తహసిల్దారుగా పదవి బాధ్యతలు స్వీకరించిన రామచంద్రరావును శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ సింగిల్ విండో చైర్మన్ కేడిసిసి జిల్లా డైరెక్టర్ కల్లేపల్లి జానీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నేత టి రాజ్ కుమార్, సత్యనారాయణ, కొమురవెల్లి చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోల సమస్యలపై సిఎం సానుకూల స్పందన

- టీఎన్జీవోల కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు
- ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :**కరీంనగర్ జిల్లా టీఎన్జీవోల సంఘ భవనానికి టీఎన్జీవోల కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ రావడం జరిగింది. ఈ సందర్భంగా టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగేం లక్ష్మణ్ రావు వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ మాట్లాడుతూ. ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంలో ఉద్యోగులకు ఉన్నటువంటి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని అట్టి సమస్యలకు వారు సానుకూలంగా స్పందించి ప్రతి సమస్యకు తాను ముందుండి పరిష్కరించే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంలో రాబోయే రోజుల్లో తెలంగాణ ఎన్జీవోల సంఘం 80వ సంవత్సర వేడుకలను హైదరాబాదులోని ఎల్బి స్టేడియంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ని ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరడం జరిగిందని అలాగే హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉద్యోగులకు సంబంధించి సమస్యలను , పెండింగ్ బిల్లుల సమస్యలను, ఉద్యోగులకు రావలసిన డిఏలను, ఆర్థికపరమైన సమస్యలను, ఆర్థికేతర సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.రాబోయే ఏప్రిల్‌లోగా పెండింగ్ బిల్లులను, 2 డీఏలను చెల్లిస్తానని, ఇతర సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. చాలా రోజుల నుండి మున్సిపల్ టాక్స్‌కు సంబంధించి టీఎన్జీవోల సర్వీసెస్ అసోసియేషన్లకు మున్సిపల్ సిబ్బంది వారు మున్సిపల్ టాక్స్ వేస్తున్నారని అట్టి సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మున్సిపల్ శాఖ అధికారులకు టాక్సును మాఫీ చేసే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని కేంద్ర రాష్ట్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల జిల్లా సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంఘము లక్ష్మణరావు, కేంద్ర సంఘం నాయకులు నాగులు నరసింహస్వామి, రాగి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మేందర్ సింగ్, ఉపాధ్యాయుల చంద్రశేఖర్, టీజీవోల జిల్లా సంఘం అధ్యక్షులు మడిపల్లి కాళి చరణ్, కార్యదర్శి అరవింద్ రెడ్డి, మాజీ టీఎన్జీవోల సంఘం నాయకులు ఎంఎ హమీద్, రాజయ్య గౌడ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొంకురి శంకర్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు నాగేందర్, కోట రామస్వామి, శంకర్, సునీత, సబిత తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అరవిందో సొసైటీ ఆధ్వర్యంలో శ్రీమాత జన్మదిన వేడుకలు



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 21(జనంసాక్షి) :**పారమిత హెరిటేజ్ స్కూల్ కరీంనగర్ – పద్మనగర్‌లో శ్రీ మాత జన్మ దిన వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పారమిత విద్యా సంస్థల ఛైర్మెన్ ఇ.ప్రసాద రావు మాట్లాడుతూ... మదర్ అని పిలువబడిన మిర్రా అల్ఫాస్సా 21 ఫిబ్రవరి 1878 రోజు ప్యారిస్‌లో జన్మించిందన్నారు. 1914లో ఆమె భారతదేశంలోని పాండిచ్చేరి వచ్చి శ్రీ అరబిందోను దర్శించిందని శ్రీ అరబిందోను ఆమె గొప్ప ఆధ్యాత్మిక గురువుగా స్వీకరించిందని శ్రీ అరబిందో అనుచరురాలు అయ్యిందన్నారు. శ్రీ అరబిందో ఆమెను తనతో సమానమైన యోగ స్థాయిని కలిగి ఉన్నట్లు భావించాడని ఆమె శ్రీ అరబిందో ఆశ్రమాన్ని నిర్వహించి అభివృద్ధి చేసిందని 1943లో ఆమె ఆశ్రమంలో ఒక పాఠశాలను ప్రారంభించింది, 1968లో మానవ ఐక్యత, పరిణామానికి అంకితమైన ప్రయోగాత్మక టౌన్‌షిప్ అయిన ఆరోవిల్‌ను స్థాపించింది. ఆమె శ్రీ అరవిందో సమగ్ర యోగా గురించి తెలిపిందని ప్రసంగించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పారమిత విద్యా సంస్థల ఛైర్మెన్ ఇ. ప్రసాద రావుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల రామేశం మాట్లాడుతూ, 49 సంవత్సరాల క్రింద కరీంనగర్‌లో శ్రీ అరబిందో సెంటర్ స్థాపించబడిందని అరబిందో సొసైటీ కార్య క్రమముల గురించి వివరించారు. సబ్బని లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ. ఒక దశాబ్దం కాలం నుండి తనకు శ్రీ అరబిందో సొసైటీతో అనుబంధం ఉందని, శ్రీ అరబిందో ఆశ్రమ జీవనం మానవాళికి గొప్ప ఆదర్శ జీవన విధానాన్ని ప్రసాదిస్తుందని తెలిపారు. శ్రీ అరవిందో సొసైటీ , కరీంనగర్ సెంటర్ అధ్యక్షులు ఇంజనీర్ కోల అన్నారెడ్డి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పారమిత ప్రిన్సిపాల్ హనుమంత రావు, డైరెక్టర్ టి. ఎస్ .వి రమణ, డా. నీలిమ, డా. కాసం శివ కుమార్, చంద్ర మోహన్ రావు, రాజశేఖర్, పులాల శ్యామ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు అక్రమ అరెస్టును ఖండించిన మండల బి.ఆర్.ఎస్ నాయకులు



**తంగళ్ళపల్లి,(జనంసాక్షి) :** తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన అబ్బాటీ రా జిరెడ్డి (50) అనే ఒక సాధారణ రైతును అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వద్ద బిఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గజబింకర్ రాజన్న, మాజీ సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు మాట్ల మధు ఈ సమావే శంలో మాట్లాడుతూ ఏ పార్టీకి సంబంధం లేని ఓ సాధారణ రైతును అరెస్టు చేయడం సరికాదన్నారు. అతనిది వ్యవసాయం చేసుకు నే కుటుంబం. గతంలో ఆయనకు ప్రభుత్వ అధికారులు చట్టబద్ధంగా పిఓటి ద్వారా భూమిని ఇవ్వడం జరిగిందన్నారు. గత వారం రోజుల క్రితం అబ్బాయి రాజిరెడ్డికి నోటి ఇన్ఫెక్షన్ కావడంతో ఆపరేషన్ చేయించు కోవడం జరిగింది అన్నారు. తన పొలానికి వెళుతున్న సమయంలో అబ్బాటి రాజిరెడ్డిని పోలీసులు అరెస్టు చేయడం జరిగిందన్నారు. తన పొలం ప్రక్కన ఉన్నటువంటి 1183 సర్వే నెంబర్‌లో 30 గుంటలు అప్పటి ఇంది రమ్మ ప్రభుత్వంలో లావని పట్టా భూమిలో కబ్జాకు ఉన్న రైతులకు ఓ అవకాశం కల్పిస్తూ పిఓటి ప్రకారం పట్టా మార్పిడి అధికారులు చేయడం జరిగిందన్నారు. సిరిసిల్లలో బిఆర్ఎస్ పార్టీ నాయకులే లక్ష్యంగా పెట్టుకొని కలెక్టర్ అరెస్టులు చేయించడం సరికాదని మాట్ల మధు ఆరోపించారు. ఇలాంటి అరె స్టులు చేయడం సరైన పద్ధతి కాదని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. కాంగ్రెస్ నా యకులు కూడా ప్రభుత్వ భూముల్లో కబ్జాలో ఉండి వారు కూడా పట్టాలు పొందారని వెల్ల డించారు. వారిని ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టి రిమాండ్‌కు పంపడం సాంప్రదాయం కాద న్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయ కులు అంకారపు రవి, అనిల్ గౌడ్ ,గుండు ప్రేమ్ కుమార్, అఫ్రోజ్, మహేందర్, ముత్యం రెడ్డి, సంజీవ్ పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టపడి చదవాలి

- ఇంటర్మీడియట్ విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి



**చిగురుమామిడి, ఫిబ్రవరి 21(జనంసాక్షి) :** విద్యార్థినీ విద్యార్థులు ఇష్టపడి చదువుకోవడం ద్వారా ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని జిల్లా ఇంటర్ విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జి జగన్ మోహన్ రెడ్డి పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు శ్రద్ధతో చదివి వచ్చే నెలలో జరిగే ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఇల్లందుల సంపత్ కుమార్, గోపు గోవర్ధన్ రెడ్డి, నీల రవికుమార్, జానబోయిన మహేందర్, లైబ్రరీ చంద్రశేఖర్, లెక్చరర్లు అనిత, మమత, స్వరూప రాణి, కవిత, జూనియర్ అసిస్టెంట్ వలీ భాషా, తిరుపతి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలి

- విజయ్ భాస్కర్ రెడ్డి



**బిచ్కుంద,ఫిబ్రవరి (జనంసాక్షి) :**విద్యార్థులు ఇష్టంతో బాగా కష్టపడుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కే విజయ్ భాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు అనుకూలంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని విద్య పట్ల మక్కువతో విద్యార్థులు తమ నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకోవాలని కోరారు. విద్యతోనే అన్ని సాధ్యమవుతాయని, విద్యార్థి దశ నుంచి కష్టపడి విద్యనభ్యసిస్తే ఉన్న శిఖరాలను చేరుకునేందుకు సులువైన మార్గం ఏర్పడుతుందని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతో పాటు వినయం, విధేయత, సంస్కారం, మానవతా విలువలను కూడా నేర్పించాలన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి విద్యనభ్యసించి తమ తల్లిదండ్రులకు తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, క్రీడల్లో రాణించడం వల్ల విద్య ఉద్యోగాల్లో వారికి మొదటి ప్రాధాన్యం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి, బాలాజీ కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ పెన్షన్ స్కీంను వెంటనే అమలు చేయాలి

- యూపిఎస్‌కి వ్యతిరేకంగా యుద్ధభేరి పోస్టర్ ఆవిష్కరణ




**పిట్లం,ఫిబ్రవరి21,(జనంసాక్షి) :** మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత టిఎస్పిపి ఎస్ఈయు కామారెడ్డి జిల్లా కార్యదర్శి బాణాల భాస్కర రెడ్డి మాట్లాడుతూ ఓల్డ్ పెన్షన్‌ను తొలగించి కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను అమలులోకి తేవడం జరిగిందని, ప్రస్తుతం మళ్ళీ నూతనంగా యూనిఫైడ్ పెన్షన్ స్కీం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది అని,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని కోరారు. మేనిఫెస్టోలో పెట్టిన అన్ని అంశాలను అమలు చేయాలని,మార్చ్2వ తేదీన హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఎస్పిపి ఎస్ఈయూ జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్,రామకృష్ణ,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనక సోమేశ్వర జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎస్సై రాజు



**మల్లాపూర్, ఫిబ్రవరి21 (జనంసాక్షి) :** మండల కేంద్రంలో శ్రీ కనకసోమేశ్వర జాతర వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను గురువారం ఎస్సై రాజు పరిశీలించారు. మహా శివరాత్రిని పురస్కరించుకొని సోమేశ్వరం దేవస్థానం వద్ద ఈ నెల 24 నుంచి 28 వరకు ఉత్సవాలు జరగనున్నాయి. వివిధ జిల్లాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. వాహనాల పార్కింగ్ ప్రదేశాలను, ఏర్పాట్లను కమిటీ సభ్యులతో ఎస్సై పరిశీలించారు.

# వికసిత్ భారత్‌కి అనుగుణంగా బడ్జెట్లో కేటాయింపులు

- సమ్మిళిత అభివృద్ధి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా బడ్జెట్ రూపకల్పన
- 12 లక్షల వరకు పన్ను మినహాయింపు కోట్లాదిమందికి ఊరటనిచ్చే విషయం
- ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 21(జనంసాక్షి) :**2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను ప్రవేశపెట్టిందని, దేశ స్థితిగతిని మార్చే విధంగా అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని, త్వరిత, సమ్మిళిత, అభివృద్ధి, పెట్టుబడుల సాధన లక్ష్యంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ అద్భుతమైన బడ్జెట్ రూపొందించారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, పార్లమెంటు సభ్యులు దగ్గుపాటి పురందరేశ్వరి అన్నారు. 2025 - 2026 కేంద్ర బడ్జెట్ పై శుక్రవారం రోజున కరీంనగర్లోని వైశ్య భవన్లో మేధావులతో సదస్సుకు పురందేశ్వరి ముఖ్యఅతిథిగా హాజరైమాట్లాడారు. అంతకుముందు కరీంనగర్లోని శ్వేతా హోటల్లో బడ్జెట్ కేటాయింపుల అంశంపై మీడియాతో ఆమె మాట్లాడారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపుల పై తగిన అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ప్రధానంగా బడ్జెట్లో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా కేటాయింపులు ఉన్నాయన్నారు. రక్షణ , విద్య, వైద్యం, వ్యవసాయం, స్కిల్ డెవలప్మెంట్ లకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు. రక్షణ రంగానికి 6 లక్షల 80 వేల కోట్లు, హెూం మంత్రిత్వ శాఖకు రెండు లక్షల 33 వేల కోట్లు, వ్యవసాయ రంగానికి రెండు లక్షల 75 వేల కోట్లు , వైద్యానికి 96 వేల కోట్లు, విద్యకు 50 వేల కోట్లు ఇలా ప్రతి ఒక్క ప్రధాన రంగానికి అద్భుతమైన కేటాయింపులు ఈ బడ్జెట్‌లో జరిగాయన్నారు. ముఖ్యంగా 12 లక్షల వరకు ఇన్కమ్ టాక్స్ లేదనే ప్రకటన కోట్లాదిమంది కి సంతోషాన్ని ఇచ్చిందన్నారు. గరీబి హటావో నినాదంతో దేశాన్ని దశాబ్దాలు ఏలిన కాంగ్రెస్ పేదరికాన్ని నిర్మూలించలేకపోయిందన్నారు. గత పదేళ్ల మోడీ ప్రభుత్వ పాలనలో సాధించిన అభివృద్ధి, సంస్కరణలతో దాదాపు 25 కోట్ల మంది పేదరికం నుండి బయటపడ్డారన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అభివృద్ధి మందగించిన భారత్ మెరుగైన పనితీరు సాధించిందన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్ద పీట , అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఉచిత రేషన్ బియ్యం, గ్రామీణ ఉపాధి హామీ పనులునిధులతో డంపు యార్డ్ నిర్మాణాలు, సిసి రోడ్లు, డ్రైనేజీలు , స్వచ్ఛభారత్ ద్వారా గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణం , పల్లె ప్రకృతి వనాలు , ప్రతి గ్రామంలో వీధి దీపాలు, పంట నష్ట పరిహారం కింద పసల్ బీమా యోజన, మహిళలకు ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ యోజన పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్లు , ప్రధానమంత్రి మాతృ వందన యువజన ద్వారా గర్భిణీ స్త్రీలకు సహాయం, దేశంలోని ప్రతి ఒక్కరికి బ్యాంక్ అకౌంట్ ను కల్పించాలనేఉద్దేశంతో జన్ ధన్ యోజన ( జీరో అకౌంట్స్) తీసుకువచ్చి , ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జీవన్ జ్యోతి భీమా యోజన స్కీంలను అమలు చేస్తూ, నేరుగా ప్రతి సంక్షేమ ఫల మొత్తాన్ని బ్యాంకు ఖాతాలో జమ చేస్తుందన్నారు. అలాగే ఆడపిల్లల భవిష్యత్తు కోసం సుకన్య సమృద్ధి యోజన, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన, పీఎం కిసాన్ మన్ ధన్ యోజన బ్యాంకు ద్వారా 60 సంవత్సరాలు దాటిన వ్యవసాయ కూలీలకు పింఛన్ పొందే పథకాన్ని తీసుకువచ్చి ందన్నారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన, సంసద్ ఆదర్శ గ్రామ యోజన , రాష్ట్రీయ గ్రామీణ అజీవక మిషిన్, ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన ద్వారా నిరుద్యోగులకు స్కిల్స్ కొరకు దేశవ్యాప్తంగా ఉచిత ట్రైనింగ్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ప్రతి ఒక్కరిఇంటి కల నెరవేర్చడం,ప్రధానమంత్రి ముద్ర యోజన ( చిన్న వ్యాపారుల రుణం కోసం), అటల్ పెన్షన్ యోజన , ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంతో 18 కులాలు 14 చేతివృత్తుల వారికి లబ్ధి చేకూర్చే ప్రోగ్రాం విజయవంతంగా కొనసాగుతు ందన్నారు. అలాగే స్టార్టప్, (మేకింగ్ ఇండియా ప్రోగ్రాం ) ద్వారా అంకుర పరిశ్రమలు, సర్వీస్ రంగాలకు తగిన ప్రోత్సాహం, నేషనల్ లవ్లీ స్టాక్ మిషన్ , నాన్ అగ్రికల్చర్ (డైరీ, కోళ్ల, ఫిష్ యూనిట్లకు 50 లక్షల సబ్సిడీ తో) కార్యక్ర మాలు, రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకం ద్వారా స్వదేశీ ఆవుల రక్షణ , జాతుల అభివృద్ధి కొరకు, పాల ఉత్పత్తుల పెంపుదల కొరకు ప్రభుత్వం పెద్ద ఎత్తున సబ్సిడీలు అందిస్తుంది అన్నారు. లేబర్ ఇన్సూరెన్స్, ఈ శ్రమ్, హెల్త్ ఇన్సూరెన్స్, ఆయుష్మాన్ భారత్ లాంటి స్కీంలతో ప్రజల ఆరోగ్య భద్రతకు పెద్దపీట వేసిందన్నారు. అలాగే రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు , బలహీన వర్గాలు, దళిత, గిరిజన, మైనార్టీ, నిరుద్యోగుల సంక్షేమం, అభివృద్ధికోసం అనేక పథకాలను తీసుకువచ్చి , వారందరికీ చేయూతనిస్తోందన్నారు. పదేళ్ల సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే ప్రస్తుతం బడ్జెట్లో మరిన్ని కొత్త పథకాలను ప్రకటించిందన్నారు . పప్పు ధాన్యాల ఉత్ప త్తికి, పండ్లు కూరగాయల ఉత్పత్తికి పీఎం దన్ దాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకాన్ని పైలట్ ప్రాజెక్టు కింద కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తుందన్నారు. అలాగే కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి 3 లక్షల నుండి 5 లక్షల వరకు పెంపు, క్యాన్సర్ తో పాటు 36 రకాల ప్రాణం తగ్గ వ్యాధులకు సంబంధించిన మెడిసిన్ పై కష్టం డ్యూటీ మినహాయించడం , ప్రభుత్వాసుపత్రిలో క్యాన్సర్ డే కేర్ సెం టర్లు ఏర్పాటు చేయడం , క్యాన్సర్ పేషెంట్లకు అవసరమైన మందులు చావు కోగా లభించే విధంగా బడ్జెట్లో కేటాయింపులు చేశారన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో సంపదను సృష్టించడం కోసం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత మెరుగుపరచడానికి, మహిళల అభివృద్ధి కోసం బడ్జెట్లో తగిన నిధులు కేటా యించారని తెలిపారు. దేశంలోని అన్ని వర్గాలను సంతృప్తిపరిచే విధంగా బడ్జె ట్ ఉందన్నారు. కానీ తల పేరుతో ప్రజలను మాయం చేసే వాళ్లకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు మింగుడు పడడం లేదన్నారు. బడ్జెట్ కేటాయి ంపులు ప్రతిపక్షాలకు, కొన్ని వరాలకు భయం కలిగించిందన్నారు. ఈ సమావే శంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, వికసిత్ భారత్ బడ్జెట్ ప్రోగ్రాం స్టేట్ కోఆర్డి నేటర్ గంగిడి మనోహర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే బుడిగే శోభ, జిల్లా అధ్యక్షులు గంగా డి కృష్ణారెడ్డి, తాజా మాజీ మేయర్ సునీల్ రావు పాల్గొన్నారు.

# సైబర్ నేరస్తుని హైదరాబాద్ ఎయిర్ పోర్ట్‌లో అరెస్ట్




**మల్లాపూర్, ఫిబ్రవరి21 (జనంసాక్షి):**గత ఏడాది మే నెలలో మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన విద్యార్థి మామిడాల నితీష్ కుమార్ ఉన్నత చదువుల కొరకు లండన్‌లోని యూనివర్సిటీలో సీటు గురించి ప్రయత్నం తాను సహకరిస్తానని మోసగించిన కేసులో సైబర్ నేరస్తుని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మెట్పల్లి సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఆయన కథనం ప్రకారం టెలిగ్రామ్ యాప్ సెల్ ఫోన్‌లో లండన్‌లో ఉన్న ఒక వ్యక్తి తనకు తానుగా షణ్ముఖ కృష్ణ యాదవ్ అను వ్యక్తి తిరుపతి నివాసం అని ఫోన్‌లో పరిచయం చేసుకొని నితీష్ కుమార్ తో ఏర్పడకుండా తాను లండన్‌లో చదివి, ఉద్యోగం చేస్తున్నానని చెప్పి మాయమాటలతో నితీష్ కుమార్ ని మోసపూరితంగా నమ్మించి ఇక్కడికి వచ్చి ఇండియా డబ్బులతో ఫీజు కడితే ఎక్కువ ఖర్చు అవుతుందని నా బ్యాంక్ అకౌంట్ తిరుపతిలో ఉన్నదని (బ్యాంక్ ఆఫ్ ఇండియా తిరుపతి టౌన్) అని వ్రాసి ఉన్న బ్యాంకు పాస్ బుక్ వాట్సప్‌లో పెట్టి అట్టి దాంట్లో నీవు డబ్బులు వేస్తే, ఇక్కడికి వచ్చిన తర్వాత నేను లండన్ కరెన్సీతో యూనివర్సిటీ డబ్బులు కడతాన ని చెప్పగా, కృష్ణా యాదవ్ పాస్ పోర్ట్ కూడా వాట్సాప్ లో పెట్టగా, నితీష్ కుమార్ తన తల్లిదండ్రులకు చెప్పి, డబ్బులు అప్పు తీసుకొని వచ్చి కృష్ణ యాదవ్ తిరుపతిలో ఉన్న బ్యాంక్ ఎకౌంటుకి ముత్యంపేట గ్రామంలో ఉన్న ఇండియన్ బ్యాంకు నుండి నితీష్ కుమార్ తల్లి మామిడాల లత తన అకౌంట్లో నుండి 5,75,000 ఒకసారి, నితీష్ కుమార్ అకౌంట్ నుండి 25,000/- ఒకసారి ఇలా మొత్తం 6,00,000/- ఆరు లక్ష రూపాయలు పంపించారన్నారు. తర్వాత నితీష్ కుమార్ లండన్ లో ఉన్న కృష్ణ యాదవ్‌ని సీట్ కోసం డబ్బులు కట్టినట్లు రసీదు పంపుతానని చెప్పి, ఇంతవరకు పంపలేదని, అడగగా, అతడు పంపుతానని కొన్ని రోజులు చెప్పి, తర్వాత సెల్ ఫోన్ ఆఫ్ చేశాడన్నారు.ఎన్నిసార్లు ప్రయత్నించినా మాట్లాడనందున మోసం చేసినట్లు గ్రహించి మల్లాపూర్ పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేయగా, అప్పటి ఎస్ ఐ కేసు నమోదు చేసి కృష్ణ యాదవ్ పై కోర్టు నుండి పర్మిషన్ తీసుకుని జిల్లా ఎస్పీ ద్వారా ఎల్ ఓ సి పంపించారన్నారు. తర్వాత కొద్ది రోజులకు నితీష్ కుమార్ తల్లిదండ్రులు డబ్బులు జమ చేసి ఇవ్వగా లండన్ వెళ్లిపోయి చదువుకుంటూ, అక్కడ కూడా కృష్ణ యాదవ్ గురించి వెతకగా ఎక్కడ దొరకలేదన్నారు.గురువారం 20 తేదీ ఉదయం కృష్ణ యాదవ్ లండన్ నుండి విమానంలో హైదరాబాద్ ఎయిర్ పోర్ట్‌కి రాగా ఎయిర్ పోర్ట్ లో కృష్ణ యాదవ్‌ని గుర్తించి పట్టుకొని ఇమిగ్రేషన్ డిపార్ట్మెంట్ వారు సిఐ నిరంజన్ రెడ్డి మెట్ పల్లికి తెలుపగా, వెంటనే హైదరాబాద్ ఎయిర్ పోర్ట్‌కి మల్లాపూర్ ఎస్సై రాజుని పంపగా సాయంత్రం నాలుగు గంటలకు ఎయిర్ పోర్ట్‌లో ఇమిగ్రేషన్ అధికారుల అనుమతితో కృష్ణ యాదవ్‌ని అదుపులోనికి తీసుకొని మెట్ పల్లికి రాగా సిఐ అతనిని పూర్తిగా విచారిం చగా, తాను ఆరు లక్షల రూపాయలు నితీష్ కుమార్ ని మోసపూరితంగా నమ్మించి తన అకౌంట్లో డబ్బులు వేయించుకొని డబ్బులు తండ్రి జయరామయ్య ద్వారా నేను లండన్ కు తెప్పించుకొని వాడుకున్నట్లు పేర్కొన్నాడన్నారు. తండ్రి కూడా నేరంలో సహకరించినాడని తన నేరం ఒప్పుకొనగా, అతనిని వివిధ సెక్షన్ల ప్రకారం శిక్షించాల ని కోర్టుకు తరలించి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరుచుతున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో నిరంజన్ రెడ్డితో పాటు ఎస్సై రాజులు, సిబ్బంది పాల్గొన్నారు. ఇకనుండి ఎవరైనా సైబర్ నేరాలకు పాల్పడి అమాయకులను మోసం చేసి డబ్బులు తీసుకున్నట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని మరియు సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువకులు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా ఫోన్ లు చేసి ఏదైనా మోసపూరిత విషయాలు చెప్పి నమ్మించినట్లయితే ప్రజలు గమనించి ఎవరికీ ఓటిపి లు గాని చెప్పకూడదని, ఏ అనుమానం ఉన్న వెంటనే 1930 కి ఫోన్ చేయాలని లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని సిఐ నిరంజన్ రెడ్డి సూచించాడు

## వక్ఫ్ సవరణ బిల్లుపై వ్యతిరేకంగా ముస్లిం సోదరుల బైక్ ర్యాలీ




**పెద్దపల్లి,ఫిబ్రవరి 21(జనంసాక్షి) :** వక్ఫ్ సవరణ బిల్లుపై నిరసన వ్యక్తం చేస్తూ యున్కెటెడ్ ముస్లిం ఫోరం, పెద్దపల్లి ఆధ్వర్యంలో శుక్రవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవో శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. దేశంలో బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం ముస్లింలపై కక్ష సాధింపు చర్యలు చేపడుతుందని, అందులో భాగంగానే ఈ బిల్లును తీసుకొచ్చారని, ఈ బిల్లును భారతదేశంలోని ప్రతి ముస్లిం వ్యతిరేకిస్తున్నారని,ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లు పై పునరాలోచించి తక్షణమే బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా తమ నిరసన కార్యక్రమాలను ఉధృతంగా చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ ర్యాలీలో పెద్దపల్లి పట్టణ ముస్లిం యున్కెటెడ్ ఫోరం సభ్యులు, ముస్లిం మత పెద్దలు అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.